www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
దశాబ్ది ఉత్సవాలు - 2025
10 ANNIVERSARY Celebration
Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 271
పేజీలు : 3
బుధవారం 29.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ఆలోచన లేదు : కేంద్రం

**టి మీడియా, ఏప్రిల్ 28 , ఢిల్లీ బ్యూరో**



ఏప్రిల్ 29న బంగాల్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారన్న ఊహాగానాలను కేంద్రం తోసిపుచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రణాళికలు ప్రభుత్వానికి లేవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు మంగళవారం తెలిపాయి. "పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రతిపాదన ఏదీ లేదు" అని పశ్చిమాసియా పరిణామాలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ అన్నారు. బుధవారం బంగాల్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత రిటైల్ ఇంధన ధరలను పెంచుతారా అన్న ప్రశ్నకు ఆమె ఈ మేరకు సమాధానమిచ్చారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణల కారణంగా గత రెండు నెలల్లో ముడి చమురు ధరలు 50 శాతానికి పైగా పెరిగినప్పటికీ, రిటైల్ పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డు స్థాయిలో వరుసగా నాలుగో ఏడాది కూడా స్థిరంగా ఉన్నాయి. ముడిసరుకుల ధరలకు, పెట్రోల్? పంపు ధరలకు మధ్య పెరుగుతున్న వ్యత్యాసం ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లకు భారీ నష్టాలను మిగిల్చింది. కొన్ని అంచనాల ప్రకారం రోజువారీ నష్టం సుమారు రూ. 2,400 కోట్లుగా ఉంది. అయితే, బుధవారం తమిళనాడు, బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో రాజకీయంగా ఉత్కంఠభరితమైన అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత ధరలు తక్షణమే పెరుగుతాయన్న ఊహాగానాలు తలెత్తాయి.





# ఆదర్శ నగరాలతో పోటీపడేలా..
# భారత్ ఫ్యూచర్ సిటీ

- ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- జూన్ 2లోగా -ఫ్యూచర్ సిటీ కార్యాలయం ప్రారంభించేలా చర్యలు
- సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :** ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో అక్కడి ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, కార్పొరేటర్లు ప్రభుత్వానికి సహకరిస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమం జరిగితే ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల ప్రజాప్రతినిధులకు పాస్ పంపాలని పోలీసులకు సూచించారు.

**గ్రామాల్లో సభలు పెట్టండి**

కొంతమంది తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారని, ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి కలెక్టర్, మంత్రికి పంపాలని తెలిపారు. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతామని, ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

**జూన్ 2లోగా పూర్తి కావాలి**

నాలుగో నగరంగా ఫ్యూచర్‌సిటీని తీర్చిదిద్దాలనుకుంటున్నామని, ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీకి వచ్చే పెట్టుబడుల ఒప్పందాలు ఇక్కడే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 2లోగా ఫ్యూచర్ సిటీ కార్యాలయం ప్రారంభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన గ్లోబల్ సమిట్ ద్వారా ప్రపంచానికి విశ్వాసం కలిగిందన్న సీఎం సైబరాబాద్, హైటెక్ సిటీ, ఓఆర్‌ఆర్, విమానాశ్రయ నిర్మాణం మన కళ్ల ముందే అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. అభివృద్ధి ప్రాంతాలుగా తీర్చిదిద్దిన ఆనాటి నాయకులను కొంతమంది అవహేళన చేశారని అన్నారు.

**అద్భుతమైన నగరానికి పునాదులు**

దేశంలో ఏ నగరానికి లేనివిధంగా 160 కిలో మీటర్ల మేర ఓఆర్‌ఆర్ నిర్మించారని సీఎం గుర్తుచేశారు. ఫ్యూచర్ సిటీకి భూములిచ్చే రైతులను ఆదుకునే బాధ్యత తీసుకోవాలని అధికారులకు సూచించారు. చట్టపరంగా నోటిఫికేషన్లు, న్యాయపరమైన ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయ్యిందన్న ఆయన భూమి ఇవాళ కాకపోతే రేపు అయినా ప్రభుత్వానికి బదిలీ అవుతుందని తెలిపారు. భూమి బదిలీ ఆగే అవకాశం లేదని, తాత్కాలికంగా వాయిదా పడవచ్చని చెప్పారు.

**అభద్రతా భావాన్ని తొలగించండి**

ప్రభుత్వం తరఫున ప్రక్రియ జరిగినపుడే పరిహారం డబ్బులు తీసుకుంటే మరోచోట తక్కువ ధరకు భూములు వచ్చేవని రైతులనుద్దేశించి సీఎం అన్నారు. ఆలస్యమైతే ఎకరాల్లో భూసేకరణ జరిగితే పరిహారం డబ్బులతో గజాల్లో కూడా వేరే చోట భూమి రాదని పేర్కొన్నారు. బాధితుల పిల్లలకు స్కిల్స్ వర్సిటీలో నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యత తీసుకుంటామని, ప్రజాప్రతినిధులు బాధితులతో మాట్లాడి అభద్రతా భావాన్ని తొలగించాలన్నారు. అభివృద్ధికి భూములిచ్చిన రైతులను గౌరవించాలని, స్థానికులు సహకరిస్తే ప్రపంచంలోనే అద్భుత నగరానికి పునాదులు వేగంగా పడతాయని పునరుద్ఘాటించారు.

## తెలంగాణ పదో తరగతి ఫలితాలు

- నేడు మధ్యాహ్నం 2 గంటలకు విడుదల

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు ఏర్పాట్లు చేశారు. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు, ఈ నెల 13న పూర్తయ్యాయి. పదో తరగతి పరీక్షలకు సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్? విద్యార్థులు హాజరయ్యారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా, తాజాగా మాత్రం ఈ నెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేశారు. దానికి ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు హాజరై ఫలితాలను విడుదల చేయనున్నారు.

**ఏ కోర్సు ఎంచుకోవాలి**

విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమైంది. నేడు ఫలితాలు విడుదల తర్వాత తదనంతరం ఏ కోర్సు చదవాలనే ఆలోచనలు అనేక మందిలో మెదులుతాయి. ఇప్పుడే చక్కగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. చాలా వరకు తమకు అనువైన కోర్సులను ఎంచుకోవాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

**గురుకులాల్లో ఆహ్వానం**

గురుకుల విద్యను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలతాలను సాధించిన వారు వీటిలో చేరవచ్చు. ఆంగ్ల విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా ఉంటుంది. ఈ గురుకులాల్లో రుచికరమైన భోజనాన్ని కూడా అందిస్తారు. కార్పొరేట్? కళాశాల తరహాలో ఎప్?సెట్?, నీట్? తదితర వాటి కోసం విద్యార్థులను సన్నద్ధం చేస్తారు.

**విద్యా కోర్సులో ఉపాధి**

తక్కువ సమయంలో ఉద్యోగావకాశాల కోసం వృత్తివిద్యా కోర్సులను ఎంచుకోవటం ఉత్తమం. పదో తరగతి పాసైనవారు ఐటీఐ కాలేజీల్లో చేరవచ్చు. తమ ఆసక్తికి అనుగుణంగా కోర్సులను ఎంచుకోవచ్చు. ఐటీఐ చేసిన వారికి పరిశ్రమల్లో మంచి డిమాండ్? ఉంది. నైపుణ్యాలు ఉంటే కొలువు సంపాదించడం కూడా సులువే.

**ఏకలవ్య, ఆదర్శ సూల్స్?**

ఇంగ్లీష్? మీడియంలో ఇంటర్? విద్యనభ్యసించాలనుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఏకలవ్య, ఆదర్శ విద్యాలయాలు అందుబాటులో ఉన్నాయి. ఎంట్రన్స్? టెస్ట్?లో మంచి ర్యాంకులు వస్తే వీటిలో చేరవచ్చు. అయితే సాధారణ ఇంటర్? చదువులతో పాటు వృత్తివిద్యా కోర్సులను కూడా ఇక్కడ బోధిస్తారు.

## రెండో విడత పోలింగ్‌కు బంగాల్ సిద్ధం

- 152 స్థానాల అంతా రెడీ




**టీ మీడియా, ఏప్రిల్ 29, ఢిల్లీ బ్యూరో :** అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌కు బంగాల్ సిద్ధమైంది. బుధవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ కొనసాగనుంది. 294 నియోజకవర్గాలు ఉన్న బంగాల్‌లో ఏప్రిల్ 23న మొదటి విడతగా 152 స్థానాలకు పోలింగ్ జరిగింది. బుధవారం కోల్?కతా, హావ్?డా, హుగ్లీ, ఉత్తర, దక్షిణ 24 పరగణా వంటి కీలక జిల్లాల్లోని 142 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఓటింగ్ కోసం 41 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ప్రతీ పోలింగ్ కేంద్రం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష నిఘా పెట్టనున్నట్లు ఈసీ తెలిపింది.రెండో విడతలో మొత్తం 1,448 మంది అభ్యర్థులు అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా 3.21 కోట్ల మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని తేల్చేందుకు సిద్ధంగా ఉన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హింస జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఈసీ భద్రత కట్టుదిట్టం చేసింది. 2,321 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించింది. బాంబు దాడులు జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఎన్ఐఏ బృందాలను కూడా ఈసీ రంగంలోకి దించింది. 142 మంది జనరల్ అబ్జర్వర్లు, 95 మంది పోలీస్ అబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో నిఘా పెట్టారు. మొదటి విడతలో రికార్డు స్థాయిలో 92శాతం ఓటింగ్ నమోదైంది. రెండో విడతలోనూ భారీగా నమోదయ్యే అవకాశం ఉంది. మే 4న బంగాల్‌తో పాటు అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు.

## తెలంగాణలో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు

- రాబోయే నాలుగైదు రోజుల్లో వర్షాలు

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**




రాష్ట్ర వ్యాప్తంగా భానుడు ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఇప్పటికే 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్ జిల్లాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందన్నారు. ద్రోణి, క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో రాగల నాలుగైదు రోజుల పాటు ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్న శ్రీనివాస్ రావుతో ఈటీవీ భారత్ ప్రతినిధి ముఖాముఖి.

**ఆయా జిల్లాలకు అలర్ట్ పెట్టాం**

ప్రస్తుతం ఉత్తర తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఆదిలాబాద్ ప్రాంతంలో గత రెండ్రోజుల నుంచి 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. 45.3 డిగ్రీలు దాటి వేడిగాలుల స్థాయిని మించి రికార్డు అవడంతో నిన్నటి నుంచే తాము అలర్ట్ ప్రకటించామన్నారు. ఈరోజు ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్ వంటి జిల్లాల్లో వేడిగాలుల తీవ్రత కొనసాగుతోంది. దీంతో వాటికి తాము రెడ్? అలర్ట్ పెట్టినట్లు తెలిపారు.

**ఉత్తర జిల్లాల్లో ఉపరితల ఆవర్తనం**

అవి కాకుండా మిగిలిన ఉత్తర తెలంగాణ జిల్లాలు ఆరెంజ్ అలర్ట్‌లో ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. మధ్య జిల్లాలైన సిద్దిపేట, జనగాం, వరంగల్ వంటి వాటిల్లో 36 డిగ్రీల నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలున్నాయన్నారు. మిగిలిన అన్నీ జిల్లాల్లో 41 డిగ్రీల వరకు ఉన్నట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణ మీద ఉపరితల ఆవర్తనం కేంద్రీకృతమై ఉంది. మరొక ద్రోణి కూడా రాయలసీమ, తమిళనాడు మీదుగా కొనసాగుతోంది. వీటివల్ల మనకు తేమ గాలులు వేడిగా ఉన్న భూమిపైకి ప్రవేశిస్తే రాగల నాలుగు రోజుల్లో థండర్ స్టోమ్? కొనసాగనుందని వెల్లడించారు.రాబోయే రోజుల్లో వర్షాలు కురిసినప్పటికీ ఉష్ణోగ్రతల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండదని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. చాలా వరకు జిల్లాల్లో ఆరెంజ్? అలర్ట్? కొనసాగుతుందన్నారు. మరికొన్ని జిల్లాల్లో వర్షాలు ఉన్నప్పటికీ మళ్లీ ఆరెంజ్? అలర్ట్?లోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ వర్షాల వల్ల ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు కనిపించదని పేర్కొన్నారు. తేమ శాతం మాత్రం పెరుగుతుందన్నారు.

## రైతు భరోసాపై ప్రభుత్వం న్యూస్

- మూడో విడతకు లైన్ క్లియర్

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ తెలిపింది. రైతు భరోసా పథకం ద్వారా ప్రతీ ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున అందిస్తున్న విషయం తెలిసిందే. వీటిని రెండు విడతలుగా అందిస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి ఇటీవల వీటిని విడతల వారీగా రైతులకు అందిస్తూ వస్తోంది. మూడు విడతలుగా వీటిని పంపిణీ చేస్తోంది. తొలి విడత కింద లబ్దిదారులకు రూ.3,446 కోట్లు, రెండో విడత కింద రూ.2,206 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 68,89 లక్షల మందికి లబ్ది చేకూరగా.. రెండో విడతలో 45.11 లక్షల మంది రైతులకు అందించింది.

**వచ్చే నెలలో మూడో విడత**

వచ్చే నెలలో మూడో విడత నిధులను లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి విడుదల చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్దమైంది. ఈ విషయాన్ని ఇప్పటికే సీఎం రేవంత్ ప్రకటించారు. మూడో విడత నిధులను మే నెలాఖరుకల్లా రైతులకు అందించనున్నారు. ఇందుకోసం నిధులను ప్రభుత్వం సేకరించే పనిలో నిమగ్నమైంది. రూ.12 వేల కోట్లు సమీకరించేందుకు బాండ్లను వేలానికి పెట్టాలని రిజర్వ్ బ్యాంక్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. వేలం ద్వారా వచ్చిన సొమ్మును రాబోయే 6 నుంచి 25 ఏళ్లల్లో చెల్లించనుందని తెలుస్తోంది. 7 నుంచి 7.5 శాతం వడ్డీకే వీటిని తీసుకోనుందని సమాచారం.అలాగే హైదరాబాద్ మెట్రోను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వానికి నిధులు అవసరం కానున్నాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా నిధుల సమీకరణకు సిద్దమయ్యారు. రూ.15 వేల కోట్లు మెట్రో స్వాధీనానికి అవసరమవుతాయి. దీంతో రానున్న రెండు నెలల్లో రైతు భరోసా, మెట్రో స్వాధీనం, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల కోసం రూ.12 వేల కోట్లు సమీకరించేందుకు రెడీ అయింది.

**కేవైసీ తప్పనిసరి**

ప్రస్తుతం యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది. తొలి విడతగా ఎకరం భూమికి రూ.6 వేల చొప్పున అందించారు. ఆ తర్వాత రెండో విడత కింద మరికొంత భూమికి జమ చేయగా.. మూడో విడతలో మొత్తం భూమికి అందించనుంది. ఇక రైతు భరోసా డబ్బులు పడనివారు బ్యాంక్ కేవైసీ పూర్తి చేసుకోవాలి. బ్యాంక్ అకౌంట్‌కు ప్రతీ ఏడాది కేవైసీ పూర్తి చేయాలి. అప్పుడే బ్యాంక్ అకౌంట్ అనేది యాక్టివ్‌గా ఉంటుంది. అప్పుడే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సొమ్ము డీబీటీ ద్వారా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుంది. ఇక ఫార్మర్ రిజిస్ట్రేషన్ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలి. ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరి చేశాయి.

## అమెరికా దిగ్బంధనం

- చాబహార్ ఓడరేవులో నిలిచిపోయిన నౌకలు
- ఇరాన్‌పై మరింత ఒత్తిడి

**టి మీడియా, ఏప్రిల్ 28 , ఢిల్లీ బ్యూరో :**




ఓ వైపు ఇరాన్?తో శాంతి చర్చల కోసం ప్రయత్నాలు చేస్తూనే, మరోవైపు హార్మూజ్? జలసంధిపై దిగ్బంధనం కొనసాగిస్తోంది. దీని వల్ల ఇరాన్? తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దిగ్బంధనం కారణంగా ప్రభావంగా పర్షియన్ గల్ఫ్ వెలుపల ఉన్న చాబహార్ ఓడరేవు సమీపంలో చమురుతో నిండిన ట్యాంకర్లు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. గత వారం రోజులుగా గల్ఫ్ ఆఫ్ ఒమన్ పరిసర జలాల్లో ఆరు నుంచి ఎనిమిది సూపర్ ట్యాంకర్లు కదలికలు లేకుండా నిలిచి ఉన్నట్లు సముద్ర నిఘా సంస్థ యునైటెడ్ ఎగైనెస్ట్ న్యూక్లియర్ ఇరాన్ అనుబంధ విండ్‌వార్డ్ వెల్లడించింది. వీటితో పాటు పలు దేశాలకు చెందిన చిన్న ట్యాంకర్లు కూడా అక్కడే నిలిచినట్లు సమాచారం.

**వినియోగంలోకి పాత నౌకలు**

దిగ్బంధన ప్రభావంతో ఇప్పటికే రెండు భారీ నౌకలను వెనక్కి మళ్లించినట్లు అమెరికా నౌకాదళం తెలిపింది. మరోవైపు చాబహార్ సమీపంలో నిలిచిన ట్యాంకర్లలోకి ఇరాన్ నౌకల నుంచి చమురును మారుస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం పాత నౌకలను మళ్లీ వినియోగంలోకి తీసుకువస్తున్నట్లు షిప్ ట్రాకింగ్ డేటా సూచిస్తోంది. అయితే ఇంకా ఎంతమంది ఖాళీ ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయన్నది స్పష్టంగా తెలియడం లేదు. దాదాపు 2


మిగతా 3లో..





# హైదరాబాద్ టూ ముంబై

- మూడు గంటల్లోనే ప్రయాణం
- హైస్పీడ్ రైలు

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**



హైదరాబాద్ నుంచి ముంబైకు 3 గంటల్లోనే చేరుకోవచ్చు. అవును.. ఈ రెండు ప్రాంతాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మించనున్నారు. దీనిపై తాజాగా తెలంగాణ రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్–పుణె–ముంబై మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ రానుందని, దీనికి సంబంధించి ఇప్పటికే డీపీఆర్ కూడా పూర్తయిందని తెలిపారు. దాదాపు 761 కిలోమీటర్ల మేర ఈ రైలు కారిడార్ ఉంటుందని, డీపీఆర్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఈ కారిడార్‌పై కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్–ముంబై హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇది అందుబాటులోకి వస్తే మూడు గంటల్లోనే రెండు నగరాల మధ్య ప్రయాణించవచ్చని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్, నాగ్‌పూర్ మధ్య వందే భారత్ రైలు అందుబాటులో ఉంది. హైస్పీడ్ రైలు కారిడార్ అందుబాటులోకి వస్తే వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుంది.

**ఫ్యూచర్ సిటీ నుంచి..**

హైదరాబాద్–ముంబై కారిడార్‌కు సంబంధించి మొత్తం 12 స్టేషన్లు ఉంటాయి. గరిష్టంగా గంటకు 330 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణిస్తాయి. ఎలివేటెడ్, అండర్‌గ్రౌండ్ సెక్షన్లను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వికారాబాద్ సమీపంలో 4.6 కిలోమీటర్ల పొడవైన భారీ టన్నెల్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హైదరాబాద్ నుంచి ముంబైకు మెరుగైన కనెక్టివిటీ లభించడమే కాకుండా పారిశ్రామికంగా కూడా రాష్ట్రానికి ఉపయోగపడనుంది. ఒక ఎకనామిక్ గ్రోత్ కారిడార్‌గా ఇది ఉంటుంది. ఇక ఫ్యూచర్ సిటీ నుంచి చెన్నై, బెంగళూరు కారిడార్ల పనులపై కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులతో సమీక్షించారు. ఫ్యూచర్ సిటీ నుంచి చెన్నై, బెంగళూరుకు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఉండనున్నాయి. ఫ్యూచర్ సిటీ–చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళ్తుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.


**జూన్ 2న సనత్ నగర్ టిమ్స్ ప్రారంభం**

ఇక బెంగళూరు కారిడార్ అనేది మన్ననూర్, సోమశిల మీదుగా వెళ్తుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు చేపడతామని, ఏపీ ప్రభుత్వం కూడా వీటికి పూర్తి సహకారం ఇస్తుందని తెలిపారు. వీటికి సంబంధించిన అలైన్‌మెంట్ ప్లాన్లను ఆయన పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరిపాక వీటిపై కీలక నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడానికి కేంద్రానికి పూర్తి సహకారం రాష్ట్ర ప్రభుత్వ తరపున అందిస్తామని స్పష్టం చేశారు. అటు సనత్ నగర్ టిమ్స్‌ను జూన్ 2న ప్రారంభించనున్నట్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# పెట్రోల్, డీజిల్‌ను మళ్లించే బంకులపై చర్యలు

- అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్

**టి మీడియా, ఏప్రిల్ 28,అమరావతి బ్యూరో :**



బల్క్ పద్ధతిలో డీజిల్, పెట్రోల్?ను పక్కదోవ పట్టించే అవుట్ లెట్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు ఉన్నా సరే లేవని వాహనదారులకు చెబుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో ఇంధన పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వినియోగదారుల సేవా కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ 1967కు వస్తున్న ఫిర్యాదుల్లో ఎక్కువగా పెట్రోల్ బంకులు కావాలని ఇంధనం ఇవ్వడం లేదని వస్తున్నాయని, దీనిపై ఆయా జిల్లాల వారీగా రిపోర్టులను పరిశీలించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్ బంకుల మూసివేతలు క్రమంగా తగ్గుతున్నాయని ఆయిల్ కంపెనీ నుంచి డిస్పాచ్?లు చాలా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వస్తున్న లోడ్లు వాహనదారులకు పూర్తిస్థాయిలో అందేలా చొరవ తీసుకోవాలని అన్నారు. అవుట్?లెట్లు ఈ సమయంలో ఇంధనాన్ని పక్కదోవ పట్టించాలని చూస్తే మాత్రం ఉపేక్షించవద్దని అధికారులకు మంత్రి సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నాదెండ్ల సూచించారు. ఆక్వా రైతులు కీలక సమయంలో ఉన్నారన్న మంత్రి వారికి ఎట్టి పరిస్థితుల్లో ఇంధన కొరత రానివ్వద్దని అన్నారు. రబీ పంట కోతలకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన విధంగా వారికి ఆయిల్ అందేలా చూడాలని చెప్పారు. దీనికి వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని బాధ్యత తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సరఫరా సమస్యలకు తోడు, ప్రజల్లో నెలకొన్న భయాందోళన దృష్ట్యా రాష్ట్రంలో నెలకొన్న ఇంధన కొరత అదుపులోకి వస్తోందని మంత్రి అన్నారు.

**బంకుల్లో రేషన్ పద్ధతి కొనసాగించాలి**

యంత్రాంగం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం అభినందనీయమని మంత్రి నాదెండ్ల కొనియాడారు. కీలకమైన సమయంలో పెట్రోల్ బంకుల్లో రేషన్ పద్ధతిని ప్రవేశపెట్టడం మంచి ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. ప్రజలు కూడా దీనికి తగిన విధంగా స్పందించారని అన్నారు. వారి నుంచి కూడా రేషన్ పద్ధతి మీద మంచి స్పందన రావడం శుభ సూచకమని ఇదే విధానాన్ని పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కొనసాగించాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఉన్నతాధికారులు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చూసుకోవాలని మంత్రి అన్నారు. సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు వ్యాప్తి చేసే వారిపై నిఘా ఉంచాలని కృత్రిమ కొరతం సృష్టించే వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి నాదెండ్ల అధికారులను ఆదేశించారు. పరిస్థితి పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చేవరకు నిరంతర సమీక్ష, సమన్వయం అనేది అవసరమని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరిహారం

- ప్రకటించిన కన్‌స్ట్రక్షన్ కంపెనీ

**టి మీడియా, ఏప్రిల్ 28, రంగారెడ్డి :**



క్రేన్ కూలి మృతి చెందిన కుటుంబాలకు నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ పరిహారం ప్రకటించింది. నిన్న భవన నిర్మాణ స్థలంలో రెండు క్రేన్‌లు కూలిన ఘటనలో ముగ్గురు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. మంగళవారం చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. ఈ నేపథ్యంలో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించింది. కాగా, రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంకరపల్లి మండలంలో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు మృతి చెందగా మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని మహాలింగాపురంలో ఎన్‌సీసీ సిమెంట్ బ్రిక్స్ కంపెనీలో సోమవారం సాయంత్రం పనిచేస్తుండగా భారీ క్రేన్ ఒక్కసారిగా ప్రమాదవశాత్తు కుప్పకూలింది.ఆ సమయంలో 10 మందికి పైగా కార్మికులు పనిచేస్తుండగా వారిపై క్రేన్ పడడంతో ముగ్గురు మృతి చెందారు. పది మందికి తీవ్రగాయలయ్యాయి. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను శంకరపల్లి ఆసుపత్రికి హుటాహుటినా తరలించారు.

# ఇంధన కొరతపై జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు.. కేసు నమోదు

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఇంధన కొరతపై జాతీయ మానవహక్కుల కమిషన్ లో కేసు నమోదైంది. ఈ మేరకు తమిళనాడు తెలుగు యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత, ప్రజల ఇబ్బందులు, వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన వెల్లడించారు. పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులతో రవాణా అంతరాయం, ప్రజల్లో భయాందోళనలు, అత్యవసర సేవలపై ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ అనేవి విలాస వస్తువులు కాదని, ప్రజల దైనందిన జీవనం, జీవనోపాధి, వ్యవసాయం, వైద్య సేవలు, ఆహార సరఫరా వ్యవస్థలకు మూలాధారమని తెలిపారు. అంబులెన్సులు , అత్యవసర వైద్య సేవలకు,ప్రజా రవాణాకు,వ్యవసాయం , ఆహార సరఫరా వ్యవస్థలకు, గృహ వంట అవసరాలకు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాలు, జీవనోపాధికి , పరిశ్రమలు సేవా రంగానికి అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. తెలంగాణ, ఏపీ , తమిళనాడు ముఖ్యమంత్రులు ఇంధన కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నిల్వల పారదర్శకత, జిల్లా వారీగా అందుబాటులో ఉన్న పెట్రోల్, డీజిల్,



నిల్వల వివరాలను ప్రజలకు వెల్లడించాలని, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, సరఫరా మళ్లింపు, తప్పుడు కొరత ప్రకటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి అంతరాయం లేకుండా సరఫరా జరిగేలా చూడాలని కోరారు.

## మానవత్వం మరిచి పిల్లలను పోలీస్ స్టేషన్‌లో వదిలివెళ్లిన తల్లిదండ్రులు

**టి మీడియా, ఏప్రిల్ 28, కరీంనగర్ :**




వాళ్లిద్దరు ఒకరినొకరు ఇష్టపడ్డారు. పెద్దలను ఎదురించి మరీ పెళ్లి చేసుకున్నారు. భార్య భర్తలు గొడవపడి పిల్లలను పోలీస్ స్టేషన్‌లో వదిలి వెళ్లారు. ఈ అమానవీయ ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్లనూరులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రవి, లలితకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఇటీవల వారి దాంపత్య జీవితంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎల్.ఎం.డీ పోలీస్ స్టేషన్‌లో లలిత తాళి, మెట్టెలు తీసేసి వెళ్లిపోయింది. దీంతో పిల్లలు తనకూ వద్దంటూ తండ్రి రవి వదిలి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు వదిలి వెళ్లడంతో పిల్లలు బిక్కు బిక్కుమంటూ పోలీస్ స్టేషన్‌లో గడిపారు. పోలీసులు పిల్లల నానమ్మను పిలిచి అప్పగించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నాపై కేసు కొట్టేయండి

- హైకోర్టును ఆశ్రయించిన అషు రెడ్డి

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**



సినీ నటి అషు రెడ్డి యువకుడిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి రూ.9.35 కోట్లు తీసుకుందని హైదరాబాద్? సీసీఎస్?లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుపై ఆమె హైకోర్టును ఆశ్రయించారు. హైదరాబాద్ సీసీఎస్?లో నమోదైన కేసును కొట్టేయాలంటూ పిటీషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అశు రెడ్డి పిటీషన్?పై జస్టిస్ జే.శ్రీనివాస్ రావు విచారణ చేపట్టే అవకాశం ఉంది.

**అసలేం జరిగిందంటే?**

హైదరాబాద్ షేక్‌పేట్ వాసి యెనుముల సత్యనారాయణ కుమారుడు వైవీ ధర్మేంద్ర లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. 2018లో భారత్‌కు వచ్చిన సమయంలో అతనికి అషురెడ్డి (వెంకట అశ్విని రెడ్డి కొయ్యి) పరిచయమైంది. ఆమె అమెరికాలో చదువు పూర్తి చేసి సినిమాల్లో అవకాశాల కోసం హైదరాబాద్‌కు వచ్చినట్లు తెలిపింది. పరిచయమైన కొద్ది రోజుల్లోనే తనను ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుందామని తన కుమారుడు ధర్మేంద్రను నమ్మించిందని, ఆ తరువాత ఆర్థిక అవసరాల పేరుతో డబ్బులు అడగటం ప్రారంభించిందని సత్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా బంగారం, కారు, ఆస్తులు కొనుగోలు చేయించుకుని అవన్నీ ఆమె పేరిటే రిజిస్ట్రేషన్ చేయించుకుందని తెలిపారు. ఆ తరవాత అషు రెడ్డి కుటుంబ సభ్యులు ధర్మేంద్రను కలిసి సంబంధాన్ని ఓకే చేస్తున్నామంటూ పండితుడిని పిలిపించి హడావుడి చేశారని అన్నారు. ఆ తరువాత అషు రెడ్డి మాత్రం ముఖం చాటేసింది. పలుమార్లు అడిగినా వివాహానికి నిరాకరించిందని, గత సంవత్సరం వరకు ఆమె తన కుమారుడి నుంచి రూ.9.35 కోట్ల విలువ చేసే నగదు, బంగారం సుమారు 5 కిలోలు, ఫ్లాట్‌లు, వాహనాలు కొనుగోలు చేయించుకుందని, అంతే కాకుండా అదనంగా ఆమె సోదరి కూడా రూ.50 లక్షలు తీసుకుందని ధర్మేంద్ర తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీఎస్ పోలీసులు అషురెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇప్పటి వరకు ధర్మేంద్ర నుంచి అషు రెడ్డి ఏ రూపంలో డబ్బులు తీసుకుంది? బ్యాంకు లావాదేవీలు ఉన్నాయా? లేదా వస్తువుల రూపంలో తీసుకున్నారా? అనే కోణంలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు.

**లీగల్ యాక్షన్ తప్పదు**

తనపై వచ్చిన ఆరోపణలపై నటి అషు రెడ్డి గతంలో స్పందించారు. తన ప్రమేయం లేకుండా తన గురించి వార్తలు రాసినా, తప్పుడు ప్రచారం చేసినా లీగల్ యాక్షన్ తప్పదంటూ హెచ్చరించారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టారు.

## మహబూబాబాద్‌లో దారుణం..

- కుమారులను చంపి తండ్రి ఆత్మహత్య

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్:**

కుటుంబ కలహాలతో ప్రాణాలు పోయాయి. మహబూబాబాద్ జిల్లాతొర్రూరులో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలకు ఉరి వేసి, తర్వాత తండ్రి ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఇద్దరు కుమారులు విలాస్(5), వికేష్(3)కు ఉరి వేసిన అనంతరం తండ్రి షావలి(35) తొర్రూరు మార్కెట్ ఎదురుగా చెట్టుకు ఉరి వేసుకున్నాడు. మృతులను మహబూబాబాద్ జిల్లా అమ్మ పురం వాసులుగా గుర్తించారు. నిన్న భార్యతో గొడవపడి పిల్లలను తీసుకుని షావలి ఇంటి నుంచి బయటకు వచ్చాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.




# ఏపీఎస్ఆర్టీసీ మరో 1,450 విద్యుత్ బస్సులు

- 500 డీజిల్ బస్సులకు 'రెట్రోఫిట్టింగ్'

**టి మీడియా, ఏప్రిల్ 28 ,అమరావతి:**




ఏపీఎస్?ఆర్టీసీ మరో 1,450 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 'సుస్థిర ఎలక్ట్రిక్ వాహన విధానం (4.0)'లో భాగంగా ప్రస్తుతం ఆర్టీసీలోని 8,375 డీజిల్ బస్సుల స్థానంలో 2031 నాటికి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పీఎం ఈ బస్? సేవ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రానికి 1,050 బస్సులను కేటాయించింది. ఈ కేటాయింపులో 11 నగరాల కోసం 750 బస్సులు, తిరుమల–తిరుపతి ఘాట్ మార్గంలో నడపడానికి ఉద్దేశించిన 300 బస్సులు ఉన్నాయి. ఈ బస్సుల కోసం కేంద్ర ప్రభుత్వమే స్వయంగా టెండర్లను ఆహ్వానించి రాష్ట్రంలో వాటిని సరఫరా చేసే బాధ్యతను పినాకిల్? ఇండియా లిమిటెడ్? కు అప్పగించింది.

ఇప్పుడు కొత్తగా కొనుగోలు చేసేందుకు ప్రతిపాదించిన 1,450 బస్సుల కోసం టెండర్లను ఆహ్వానించే బాధ్యతను ఏపీఎస్?ఆర్టీసీ స్వయంగా చేపడుతుంది. ఈ బస్సులను (జిసిసి)నమూనా కింద లీజు పద్ధతిలో పీపీపీ విధానం ద్వారా కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 1,050 బస్సులు 8 అడుగుల ప్రామాణిక వెడల్పును కలిగి ఉండటం వల్ల వాటిలో సీట్ల సామర్థ్యం తక్కువగా ఉంది. అయితే ఆర్టీసీ ఇప్పుడు 8.5 అడుగుల వెడల్పు కలిగిన బస్సులను కొనాలని భావిస్తోంది. ఈ పెరిగిన వెడల్పు కారణంగా బస్సుల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లను అమర్చడానికి వీలవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

**విశాఖపట్నం - భోగాపురం విమానాశ్రయం మధ్య 20 ఏసీ బస్సులు**

విశాఖపట్నం నగరం – భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మధ్య ప్రారంభ దశలో 20 ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను నడపడానికి ఏపీఎస్?ఆర్టీసీ ప్రస్తుతం ఒక ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ విమానాశ్రయం జూన్ నెలాఖరు నాటికి కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం నగరం విమానాశ్రయం మధ్య ఎలక్ట్రిక్ బస్సు షటిల్ సేవలను ప్రవేశపెట్టడానికి అధికారులు తగిన చర్యలు చేపడుతున్నారు.


**1,000 జచీ+ బస్సులను నడపడానికి ప్రణాళికలు**

ఎలక్ట్రిక్ బస్సులతో పాటు, సీఎన్?జీ బస్సులను నడపడంపైనా ఆర్టీసీ తన దృష్టిని సారించింది. 'స్త్రీ శక్తి' పథకం కారణంగా బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరగడం అలాగే కాలం చెల్లిన వాహనాల స్థానంలో కొత్తవాటిని ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడటంతో 15 ఏళ్ల సేవా కాలాన్ని పూర్తి చేసుకున్న బస్సుల స్థానంలో వెంటనే 500 కొత్త సీఎన్?జీ బస్సులను కొనుగోలు చేయడానికి సంస్థ సిద్ధమైంది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటికే 6,00,000 నుంచి 7,00,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన 500 డీజిల్ బస్సులకు 'రెట్రోఫిట్టింగ్' (ఆధునీకరణ) చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆ బస్సుల్లో సీఎన్?జీ కిట్‌లను అమర్చనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా, భాగ్యనగర్ గ్యాస్, మేఘా, గోదావరి గ్యాస్, థింక్ గ్యాస్, హెచ్?పీసీఎల్?, ఐఓసీ వంటి వివిధ సంస్థలు ప్రస్తుతం వేర్వేరు జిల్లాల్లో సీఎన్?జీని సరఫరా చేస్తున్నాయి. ప్రతి జిల్లాలో అవసరమైన సంఖ్యలో ఉన్న బస్సులకు సీఎన్?జీని సరఫరా చేసే సామర్థ్యం ఆయా సంస్థలకు ఉందో లేదో అధికారులు ప్రస్తుతం అంచనా వేస్తున్నారు. సాధారణంగా ఒక బస్సు రోజుకు సగటున 400 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. ఈ దూరాన్ని అధిగమించడానికి దానికి సుమారు 70 నుంచి 80 కిలోగ్రాముల గ్యాస్ అవసరమవుతుంది. ప్రస్తుతం ఆర్టీసీ ప్రతిరోజూ 7,50,000 లీటర్ల డీజిల్‌ను కొనుగోలు చేస్తుంది. చమురు సంస్థలు ఈ ఇంధనాన్ని ఆర్టీసీకి రాయితీ ధరకే సరఫరా చేస్తున్నాయి. ముఖ్యంగా బయట ఉన్న రిటైల్ ఇంధన కేంద్రాల ధరలతో పోలిస్తే లీటరుకు రూ. 6 నుంచి రూ. 7 తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఇప్పుడు ఆర్టీసీ, సీఎన్?జీ విషయంలో కూడా ఇదే తరహా రాయితీని కోరుతోంది. రిటైల్ పంపుల వద్ద ఉన్న ధరలతో పోలిస్తే కిలోగ్రాముకు రూ. 4 నుంచి రూ. 5 వరకు ధర తగ్గించాలని విజ్ఞప్తి చేస్తోంది. ఈ విషయానికి సంబంధించి ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.

## పెట్రోల్ డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు

- అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్

**టీ మీడియా, ఏప్రిల్ 28, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కొత్తకోట తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లాలో ఇంధన లభ్యతపై తహసిల్దార్లతో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వెబ్‌ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో పాటు అన్ని మండలాల తహసీల్దార్ల, ఇంధన అవుట్ లెట్ డీలర్లు, ఎస్ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలు, రవాణా, అత్యవసర సేవలకు ఇంధన కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే పెట్రోల్ బంకుల వద్ద తగినంత నిల్వలు ఉండేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, రోజువారీ విక్రయాలు, నిల్వలపై సమగ్రంగా పరిశీలించాలని చెప్పారు. ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించే చర్యలను తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొరుగు రాష్ట్రాల నుంచి అనవసరంగా వాహనాలు వచ్చి ఇంధనాన్ని వినియోగించకుండా చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో అపోహలు తొలగించే విధంగా మీడియా ద్వారా సరైన సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇంధన సరఫరా సజావుగా కొనసాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ కోరారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## పైలట్ రోహిత్ రెడ్డికి బెయిల్ మంజూరు

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్:**

మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసులో రోహిత్ రెడ్డికి హైకోర్టు షరుతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. వారంలో ఒకరోజు దర్యాప్తు అధికారి ముందు హాజరుకావలని కండిషన్ పెట్టింది. పాస్ పోర్టును పోలీసులకు సరెండర్ చేయాలని రోహిత్ రెడ్డికి ధర్మాసనం ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయొద్దని హైకోర్టు సూచించింది. రోహిత్ రెడ్డి ప్రస్తుతం చంచల్ గూడ జైలుతో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే, ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.




## విద్యార్థిని అభినందించిన మాజీ మంత్రి

**టీ మీడియా, ఏప్రిల్ 29, వనపర్తి బ్యూరో :**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని కేతావత్ భవిత ను అభినందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వాకిటి శ్రీధర్ మాజీ వైస్ చైర్మన్,వనపర్తి పట్టణం 30వ వార్డు న్యూ నంది హిల్స్ కాలనీకి చెందిన కేతావత్ పల్లవిజానయ్య దంపతుల కుమార్తె కే. భవిత ఇంటర్మీడియట్ బై.పి.సి గ్రూపులో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం గర్వకారణమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులను కూడా అభినందించారు. మాజీ మంత్రి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ భారతి ప్రేమ్‌నాథ్ రెడ్డి, శ్రీకర్ చింటూ, మంద రాము, ముద్దుసార్, అజీమ్ భాష, తోట శీను, వంశీ రాహుల్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం

**టీ మీడియా , ఏప్రిల్ 28, టేక్మాల్ :**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని ఎలకుర్తి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలనుగ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన నేడు (మంగళవారం), ఏప్రిల్ 28న భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకుంటున్నారు. గ్రామ మహిళలు తెల్లవారుజాము నుంచే శుచిగా బోనాలను సిద్ధం చేసి, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని, గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని భక్తులు పోచమ్మ తల్లిని వేడుకున్నారు.

అట్టహాసంగా బండ్ల ఊరేగింపు

వార్షికోత్సవాల్లో రెండో రోజైన బుధవారం, ఏప్రిల్ 29న సంప్రదాయబద్ధంగా బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు ప్రకటించారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన ఎడ్ల బండ్లతో నిర్వహించే ఈ ఊరేగింపు గ్రామ వీధుల్లో అట్టహాసంగా సాగనుంది. ఈ వేడుకను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున జనం తరలివచ్చే అవకాశం ఉంది.

# ఇరాన్ నూతన ప్రతిపాదనలకు ట్రంప్ నో

- **అణు కార్యక్రమంపై విభేదాలు**

**టి మీడియా, ఏప్రిల్ 28 , ఢిల్లీ బ్యూరో:**

ఇరాన్ కొత్త ప్రతిపాదనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తిగా, అసంతోషంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరుదేశాల సైనిక ఘర్షణకు విడతలవారీగా పరిష్కారాన్ని కనుగొనాలంటూ నూతన ప్రతిపాదనలను ఇటీవలే అమెరికాకు ఇరాన్ సమర్పించింది. శాంతి ఒప్పందం కుదుర్చుకోవడం, హర్మూజ్ జలసంధిని తెరవడం అనేవి జరిగిన తర్వాతే తమ అణ్వస్త్ర కార్యక్రమంపై చర్చలు జరుపుతామని ఇరాన్ తేల్చి చెప్పింది. అణ్వస్త్ర కార్యక్రమంపై ఇరాన్‌తో చర్చలు ఫలప్రదమైన తర్వాతే మిగతా విషయాలపై ఫోకస్ పెడతామని అమెరికా వాదిస్తోంది. ఇరాన్ ప్రతిపాదనలు, అమెరికా వాదనకు పూర్తి భిన్నంగా ఉండటంతో ట్రంప్ వాటిని తోసిపుచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అణ్వస్త్ర కార్యక్రమాన్ని మినహాయించి, ఇరాన్‌తో చర్చలు జరపడంలో అర్థమే ఉండదని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఇరాన్ అణ్వస్త్ర కార్యక్రమాన్ని అడ్డుకోవడం లక్ష్యంగా యుద్ధాన్ని ప్రారంభించినందున, దానిపై తొలుత తమకు ధ్రువీకరణ లభించాలని ట్రంప్ సర్కారు కోరుకుంటోంది.

**తొలుత అణ్వస్త్ర కార్యక్రమంపైనే చర్చలు**

ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనలపై చర్చించేందుకు తన సలహాదారులతో ప్రెసిడెంట్ ట్రంప్ తాజాగా సమావేశమైనట్లు తెలిసింది. అణ్వస్త్ర కార్యక్రమంపై చర్చలు జరగనిదే, మిగతా అంశాలపై ఇరాన్‌తో చర్చలను మొదలుపెట్టలేమని ట్రంప్ తేల్చి చెప్పినట్లు అధికార వర్గాలు చెప్పాయి. ఇరాన్ ప్రతిపాదించిన క్రమంలో చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లలేమని అమెరికా ప్రెసిడెంట్ స్పష్టం చేశారని పేర్కొన్నాయి.

ఇరాన్‌కు తప్పించుకునే ఛాన్స్ ఇవ్వకూడదు

సోమవారం రోజు ఓ అమెరికన్ మీడియా సంస్థతో మాట్లాడుతూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఇక ఏ దశలోనూ అణ్వాయుధాలను అభివృద్ధి చేయలేదని నిర్ధారించే ఒప్పందం కుదరాల్సిందే అని ఆయన తెలిపారు.



ఈవిషయంలో ఇరాన్‌కు తప్పించుకునే అవకాశాన్ని ఇవ్వకూడదన్నారు. ఇరాన్ నుంచి దీనిపై అమెరికా ధ్రువీకరణ పొందాలని పేర్కొన్నారు. దీంతో అమెరికా – ఇరాన్ శాంతి చర్చల ప్రక్రియలో మరోసారి ప్రతిష్టంభన ఏర్పడింది. ఇరుదేశాలూ తమతమ షరతుల ప్రకారమే చర్చలు జరగాలని వాదిస్తున్నాయి. వాదనను నెగ్గించుకునే యత్నంలో అమెరికా, ఇరాన్ ఉండటంతో చర్చల ప్రక్రియ ముందుకు సాగే పరిస్థితులు కనిపించడం లేదు.

**ఇరాన్ నూతన ప్రతిపాదనలివీ**

అమెరికాకు ఇరాన్ కొత్తగా చేసిన ప్రతిపాదనల్లో ప్రధానంగా 3 పాయింట్లు ఉన్నాయి. వీటిలో మొదటిది, ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధాన్ని ముగించడం, మళ్లీ ఇరాన్‌పై దాడులు జరగవు అనే హామీలను పొందడం. రెండోది, ఇరాన్ ఓడరేవుల ముట్టడిని అమెరికా ఆపడం, హర్మూజ్ జలసంధిని తెరవడం. మూడోది, మొదటి రెండు పాయింట్లు అమల్లోకి వచ్చాక తమ అణ్వస్త్ర కార్యక్రమం, సంవర్థిత యురేనియం హక్కులపై అమెరికాతో చర్చలను మొదలుపెడతామని ఇరాన్ ప్రతిపాదించింది.

**పాక్‌లో అరాగ్చీ - అమెరికాతో పరోక్ష చర్చలు**

వాస్తవానికి అమెరికాతో చర్చల కోసం ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఏప్రిల్ 24నే పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు చేరుకున్నారు. అయితే అమెరికా తరఫు ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేర్డ్ కుష్నెర్‌ల ఇస్లామాబాద్ పర్యటనను అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ఏప్రిల్ 25న రద్దు చేశారు. దీంతో అమెరికా – ఇరాన్ శాంతి చర్చల ప్రక్రియకు బ్రేక్ పడింది. ఈనేపథ్యంలో అదే రోజున పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో అబ్బాస్ అరాగ్చీ భేటీ అయ్యారు. ఇరాన్ ప్రతిపాదనలను ఆయనకు వివరించారు. వాటిని అమెరికాకు చేరవేయాలని కోరారు. ఇక ఏప్రిల్ 26న అబ్బాస్ అరాగ్చీ ఒమన్‌కు వెళ్లారు. ఒమన్ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్ అల్ సైద్‌తో భేటీ అయి, హర్మూజ్ జలసంధి మార్గంలో భద్రతపై చర్చించారు. ఇక ఏప్రిల్ 27న మళ్లీ పాకిస్థాన్‌కు చేరుకొని ఇరాన్ ప్రభుత్వ ప్రతిపాదనలను మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ అధికార వర్గాలకు అందించారు. అక్కడి నుంచి నేరుగా రష్యాకు చేరుకొని, ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్‌తో అరాగ్చీ 90 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం, అమెరికా – ఇరాన్ యుద్ధంపై వారు చర్చించారు. అనంతరం ఏప్రిల్ 28న మళ్లీ పాక్‌కు అబ్బాస్ అరాగ్చీ చేరుకున్నారు. ప్రస్తుతం ఇరాన్ నూతన ప్రతిపాదనలపై ఆయన అమెరికా ప్రతినిధులతో పరోక్ష చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పాక్ మధ్యవర్తుల ద్వారా అమెరికా ప్రతినిధులకు సందేశాలను చేరవేస్తున్నట్లు సమాచారం.

**ఇరాన్‌కు ఉపాధ్యక్ష పదవి - అమెరికా అభ్యంతరం**

ఏప్రిల్ 27న న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వేదికగా అణు నిరాయుధీకరణ ఒప్పందం (ఎన్‌పీటీ)పై 11వ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సదస్సు ప్రారంభోత్సవంలో ఇరాన్ అణ్వస్త్ర ఆశయాల విషయంలో అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య వాగ్వాదం జరిగింది. అలీన ఉద్యమ దేశాల కూటమి తరఫున ఎన్నికైన 34 మంది ఉపాధ్యక్షులలో ఇరాన్ ప్రతినిధి కూడా ఉండటం అనేది ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలిచింది. ఈ నిర్ణయాన్ని అమెరికా, ఆస్ట్రేలియా, యూఏఈ, యూకే, ఫ్రాన్స్, జర్మనీ వ్యతిరేకించాయి. ఎన్‌పీటీ ఒప్పందాన్ని ధిక్కరించిన ఇరాన్‌ను ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేయడం పట్ల అమెరికా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇరాన్‌ను అమెరికా లక్ష్యంగా చేసుకోవడాన్ని రష్యా తిప్పికొట్టింది. అమెరికా ఆరోపణలు నిరాధారమైనవి, రాజకీయ ప్రేరేపితమైనవని ఇరాన్ రాయబారి రెజా నజాఫీ చెప్పారు.

# వచ్చే 2 నెలలు నిప్పుల కొలిమే..

- **కేంద్రం హై అలెర్ట్..**

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**

భానుడు భగభగలాడుతున్నాడు.. మునుపెన్నడూ లేని విధంగా ఈ వేసవిలో వడగాల్పులు వీయనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డుల నుండి అంబులెన్స్ సన్నద్ధత వరకు రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఏంటి? ఏయే రాష్ట్రాలపై వేడి ప్రభావం ఎక్కువగా ఉండనుంది..? అనేది తెలుసుకుందాం..ఆ సారి ఎండలు గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా ఉండబోతుందన్న భారత వాతావరణ శాఖ హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏప్రిల్ నుండి జూన్ వరకు దేశంలోని పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున.. ప్రజారోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పంపిన లేఖలో చేపట్టాల్సిన సన్నద్ధతా చర్యలను నొక్కి చెప్పారు.

కేంద్రం ఏం చెప్పిందంటే..?

ప్రత్యేక హీట్–స్ట్రోక్ యూనిట్లు : అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వడదెబ్బ బాధితుల కోసం ప్రత్యేక నిర్వహణ విభాగాలను ఏర్పాటు చేయాలి.

రియల్ టైమ్ రిపోర్టింగ్

ఈ ఏడాది ఈ క్రింది ప్రాంతాల్లో వేడి తీవ్రత అధికంగా ఉండనుంది..తూర్పు -- మధ్య భారతం: ఒడిశా, పశ్చిమ బెంగాల్.

వాయువ్య భారతం: ఉత్తర భారతదేశంలోని మైదాన ప్రాంతాలు.

తీర ప్రాంతాలు: ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి తీరాల్లో వడగాల్పుల ప్రభావం గణనీయంగా ఉండనుంది.పశ్చిమ భారతం: గుజరాత్, మహారాష్ట్ర మరియు కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు ప్రభావితం కానున్నాయి. ప్రభుత్వ లక్ష్యం.. సున్నా మరణాలుతీవ్రమైన వేడిమి వల్ల సంభవించే అనారోగ్యాలను తగ్గించడం, మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ఈ ప్రణాళికను సిద్ధం చేసింది. సమన్వయ యంత్రాంగాలను బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. వేసవి తీవ్రత సన్నద్ధతా వ్యవస్థలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, ప్రజలు కూడా మధ్యాహ్న సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# తెలంగాణ డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం

- **ఉత్తర్వులు జారీ**

**టి మీడియా, ఏప్రిల్ 28,హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్?ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పదవి నుంచి బదిలీ అయ్యారు. హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా రెండు విడతల్లో సేవలు అందించారు.ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను తెలంగాణ ప్రభుత్వానికి పంపించిన సంగతి తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యమిశ్రా ఉన్నారు. ఈ ముగ్గురిలో అత్యంత సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను డీజీపీగా ప్రభుత్వం నియమించింది.

సినిమా పైరసీ ముఠాను పట్టుకున్న సీవీ ఆనంద్

కేడర్ పరంగా ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్. తెలంగాణ రాష్ట్రంలో ఏఎస్పీ నుంచి మొదలుకొని డీజీపీ హోదా వరకు పలు స్థానాల్లో సుదీర్ఘ కాలం పని చేశారు. ఇంతకు ముందు ఆయన హైదరాబాద్? సీపీగానూ రెండు సార్లు చేశారు. ఆ సమయంలో సినిమా పైరసీ చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. సీవీ ఆనంద్ సీనియారిటీతో పాటు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆయన్నే పూర్తి కాలపు డీజీపీగా నియమించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపింది. ప్రస్తుత ఇంఛార్జి డీజీపీ శివధర్ రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ పొందనున్నారు. అనంతరం సీవీ ఆనంద్ డీజీపీగా బాధ్యతలు స్వీకరిస్తారు.

రాష్ట్రానికి మూడో పూర్తి కాలపు డీజీపీ

తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇప్పటి వరకు ఆరుగురు డీజీపీగా పనిచేసినా, పూర్తి కాలపు డీజీపీలుగా ఇద్దరే పని చేశారు. తెలంగాణ తొలి డీజీపీగా పనిచేసిన అనురాగ్‌శర్మ తొలుత తాత్కాలిక డీజీపీగా పని చేసినా తర్వాత యూపీఎస్సీ ద్వారా 2015 నవంబర్ 13న పూర్తికాలపు డీజీపీగా నియమితులయ్యారు. 2017 నవంబర్ 12 వరకు ఆయన కొనసాగిన అనంతరం తాత్కాలిక డీజీపీగా మహేందర్ రెడ్డి ఆ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన సైతం యూపీఎస్సీ ద్వారా పూర్తికాలపు డీజీపీగా నియమితులై, 2022 డిసెంబర్ వరకు పని చేశారు. వీరిద్దరి తర్వాత పనిచేసిన అంజనీకుమార్, రవిగుప్తా, జితేందర్‌తో పాటు ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి తాత్కాలిక ప్రాతిపదికనే డీజీపీలుగా వ్యవహరించారు. తాజాగా నియమితులైన సీవీ ఆనంద్ తెలంగాణకు మూడో పూర్తి కాలపు డీజీపీ అవుతారు.

# మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా భిక్షం

**టి మీడియా, ఏప్రిల్ 28, ముదిగొండ**



ముదిగొండ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా వల్లభి గ్రామ సర్పంచ్ బిచ్చల బిక్షం, ఉపాధ్యక్షులుగా ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి సర్పంచ్ చెరుకుపల్లి జగన్నాథం, కార్యదర్శిగా బాణాపురం సర్పంచ్ తేజావత్ సంజయ్ నాయక్, కోశాధికారిగా వెంకటాపురం సర్పంచ్ కందుల బాలచందర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా పండ్రెగుపల్లి సర్పంచ్ పాము స్వర్ణలత ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఇంకా తప్పని ఇంధన కష్టాలు

- **బంకుల వద్ద తరగని క్యూలు**

**టి మీడియా, ఏప్రిల్ 28 ,అమరావతి:**



రాష్ట్రవ్యాప్తంగా ఇంధన కొరత వేధిస్తూనే ఉంది. చాలా బంకుల్లో నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల వాహనదారులతో బంకులు కిటకిటలాడుతున్నాయి. అధికారులు మాత్రం సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్నారు. డీజిల్ కొరతతో రైతులు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉద్దేశపూర్వకంగా పానిక్ క్రియేట్ చేసే వారిపై చర్యలు**

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కోసం పడిగాపులు పడాల్సి వస్తోంది. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో బంకుల వద్ద వాహనాలు బారులు తీరాయి. వ్యవసాయ అధికారుల నుంచి లెటర్ ఉంటేనే ట్రాక్టర్లకు డీజిల్ నింపుతున్నారని రైతులు వాపోతున్నారు. బంటుమిల్లిలోని ఓ బంక్ వద్దకు అప్పుడే డీజిల్ ట్యాంకర్ రావడంతో రైతులు ఎగబడ్డారు. కిలోమీటరు మేర క్యానులతో పడిగాపులు కాశారు. కొండపల్లిలోని రీఫిల్లింగ్ స్టేషన్ల నుంచి 7జిల్లాలకు ఇంధనం సరఫరా అవుతోందని ప్రస్తుతం 50 రోజులకు సరిపడా నిల్వలున్నాయని కలెక్టరు లక్ష్మీశ తెలిపారు. ఉద్దేశపూర్వకంగా పానిక్ క్రియేట్ చేసే వారిపై చర్యలు తీసుకుంటామని విజయవాడ సీపీ హెచ్చరించారు.

**అవసరానికి మించి కొనుగోలు చేయరాదు**

గుంటూరులోని కొన్ని పెట్రోలు బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడంపై ఎమ్మెల్యే గల్లా మాధవి ఆసంతృప్తి వ్యక్తం చేశారు. నగరంలోని పలు బంకులకు ఆమె ద్విచక్ర వాహనంపై తిరిగి స్వయంగా పరిశీలించారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధనం సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో ఇంధన కొరత లేదని కలెక్టర్ తెలిపారు. కారంచేడులోని పెట్రోలు బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవసరానికి మించి ప్రజలు ఇంధనం కొనుగోలు చేయవద్దని సూచించారు.

**ఇంధన సరఫరాకు పోలీసుల బందోబస్తు**

జంగారెడ్డిగూడెంలో పెట్రోల్, డీజిల్ కోసం వాహనాలు బారులు తీరడంతో నిర్వాహకులు తలలు పట్టుకుంటున్నారు. స్టాక్ వస్తుందని ప్రజలు వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరంలో సోమవారం మధ్యాహ్నం నుంచి ఇంధన సరఫరా సజావుగా సాగుతుందని అధికారులు తెలిపారు. యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్కాపురం జిల్లాలో పోలీసుల బందోబస్తు నడుమ వాహనాలకు ఇంధన సరఫరా చేస్తున్నారు. నిల్వలు ఉన్నా కొన్ని బంకులు మూసివేయడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ కేసులు**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పలు పెట్రోల్ బంకుల వద్ద పరిస్థితిని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. వాహనదారులు ఆందోళన చెందవద్దని పరిస్థితి మెరుగవుతుందని చెప్పారు. నెల్లూరు జిల్లాలో డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతుల సాగుకు సరిపడా డీజిల్ అందిస్తామని కలెక్టర్ తెలిపారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో పెట్రోల్ బంకులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ కేసులు బనాయిస్తామని హెచ్చరించారు.

# మహబూబ్‌నగర్ విమానాశ్రయంపై

- **మిగతా ఐదు చోట్ల మాత్రం ధోకా లేదు**

**టి మీడియా, ఏప్రిల్ 28, ఢిల్లీ బ్యూరో :**

తెలంగాణ నలుమూలలా విమానయానానికి అడుగులు పడుతున్నాయి. గతంలో ప్రభుత్వం ప్రకటించిన ప్రాంతాల్లో ఒక్కదానిని మినహాయిస్తే మిగిలిన ఐదింటిపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. మహబూబ్?నగర్?లో ప్రతిపాదిత విమానాశ్రయానికి వీలుకాదని ఎయిర్?పోర్ట్? అథారిటీ ఆఫ్? ఇండియా (ఏఏఐ) వెల్లడించింది.తెలంగాణ వ్యాప్తంగా ఆరు చోట్ల విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని గతంలో నిర్ణయించారు. ఈ ఆరు ప్రాంతాల్లో ఐదు చోట్ల మాత్రమే విమానాశ్రయాలు సాధ్యమవుతాయని ఏఏఐ స్పష్టం చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్?, కొత్తగూడెం, పెద్దపల్లి, వరంగల్, నిజామాబాద్?, మహబూబ్?నగర్? ప్రాంతాల్లో కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చారు. వీటిలో ఇప్పటికే వరంగల్?లోని మామునూరు ఎయిర్?పోర్టుకు అవసరమైన భూసేకరణ పనులు పూర్తయ్యాయి. దీంతో ఏఏఐ ఆ ప్రాంతంలో బ్రౌన్?ఫీల్డ్? ఎయిర్?పోర్టుకు కావాల్సిన డీపీఆర్?ను త్వరలోనే రూపొందించనుంది. సాధ్యమైనంత త్వరగా విమానాశ్రయాన్ని పూర్తి చేసే దిశగా అడుగులు పడుతున్నాయి.

**ఈ నెలలోనే గెజిట్ నోటిఫికేషన్**

ఇంకోవైపు ఆదిలాబాద్?లోని విమానాశ్రయం ఏర్పాటుకు అదనంగా 430.30 ఎకరాల భూసేకరణ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా ఈ నెల మొదటి వారంలో గెజిట్? నోటిఫికేషన్? ఇచ్చింది. ఈ రెండు ప్రాంతాల్లో ఎయిర్?పోర్టు నిర్మాణాల ఏర్పాటుకు ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో రానున్న మూడు సంవత్సరాల్లో వీటిని అందుబాటులోనికి తీసుకొచ్చే విధంగా ఏఏఐ అడుగులు



వేస్తోంది.

**కేంద్రం సానుకూలం**

ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్? నాయుడు, రక్షణ మంత్రి రాజ్?నాథ్?సింగ్?, బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్?రెడ్డిలను రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు కలిశారు. ఆ సమయంలో విమానాశ్రయాల అంశంపై చర్చించారు. ఇందులో వరంగల్?, అంతర్గావ్?, నిజామాబాద్?, ఆదిలాబాద్?, కొత్తగూడెంలలో ఎయిర్?పోర్టుల ఏర్పాటుకు ఎలాంటి అవాంతరాలు, అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. కానీ కొత్తగూడెంలోని స్థలాన్ని మార్చాలని సూచించారు.

**భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి**

పెద్దపల్లి జిల్లా అంతర్గావ్?లో 591 ఎకరాల్లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడానికి సాధ్యాసాధ్యాలను 2025 డిసెంబరు 4న ఏఏఐ ప్రాథమికంగా పరిశీలించింది. దీనికి సంబంధించిన నివేదికను 2026 ఫిబ్రవరి 16న సమర్పించింది. ప్రీ–ఫీజిబిలిటీ పరీక్షలు నిర్వహించగా ఇక్కడ అనుకూల ఫలితాలు వచ్చాయి. ఇక్కడ భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది.

**మరోచోట భూ సేకరణ**

కొత్తగూడెంలో గ్రీన్?ఫీల్డ్? విమానాశ్రయానికి రెండు ప్రాంతాలను గుర్తించారు. ప్రీ–ఫీజిబిలిటీ పరీక్షల్లో సానుకూల ఫలితాలు రాలేదు. మరోచోట భూ సేకరణ చేపట్టాల్సి ఉంది.

1,612 ఎకరాల భూమి అవసరం : నిజామాబాద్?లో ఎయిర్?పోర్టుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించిన ఏఏఐ అనుకూల ప్రాంతమని గుర్తించింది. ఈ ప్రాంతంలో విమానాశ్రయ ఏర్పాటుకు 1,612 ఎకరాల భూమి అవసరం అని పేర్కొంది. అయితే ఇందులో 809.25 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మిగతాది సేకరించాల్సి ఉంది.

**అక్కడ అనుకూల పరిస్థితులు లేవు**

మహబూబ్?నగర్?లో మాత్రం విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు లేవని ఏఏఐ స్పష్టం చేసింది. హైదరాబాద్?లోని శంషాబాద్? ఎయిర్?పోర్టు నుంచి దాదాపు 80 కిలోమీటర్ల పరిధిలోనే మహబూబ్?నగర్? ప్రతిపాదిత విమానాశ్రయ ప్రాంతం ఉంది. ఇక్కడ కొత్తది ఏర్పాటు చేయాలంటే జీఎంఆర్? సంస్థ నుంచి ఎన్?వోసీ అవసరం. దేవరకద్ర వద్ద అధికారులు విమానాశ్రయానికి స్థలాన్ని సైతం ఎంపిక చేశారు. ఇక్కడ మరో సమస్య ఎదురైంది.

**అడ్డంకులుగా కొండలు, సోలార్ ప్లాంటు**

ఇక్కడ చేపట్టిన ప్రీ–ఫీజిబిలిటీ పరీక్షల ప్రకారం ప్రతిపాదిత స్థలానికి ఉత్తరం వైపున 2.5 కిలోమీటర్ల దూరంలో కొండలు ఉన్నాయి. వాటిని తొలగించాల్సి ఉంటుంది. తూర్పు దిశలో రన్?వే అప్రోచ్? మార్గంలో ఒక సోలార్? ప్లాంటు ఉంది. దాన్ని తొలగించాల్సి ఉంటుంది. ఈ కారణాలతో మహబూబ్?నగర్?లో విమానాశ్రయానికి అవకాశాలు లేకుండా పోయాయని అధికారవర్గాలు చెబుతున్నాయి.

# 26 ఏళ్లుగా ఉచిత మజ్జిగ పంపిణీ

- **వందలాది మంది దాహాన్ని తీరుస్తున్న "అమ్మలు"!**

**టి మీడియా, ఏప్రిల్ 28 , ఢిల్లీ బ్యూరో :**

మే నెల ఇంకా రాకముందే ఎండలు మండిపోతున్నాయి. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తుండటంతో, చిన్న పని కోసం బయటకు వెళ్లాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి మండుటెండలో ఓ గ్లాసు చల్లని మజ్జిగ లేదా నిమ్మరసం దొరికితే అది అమృతంతో సమానం. ఇదే అవసరాన్ని గుర్తించిన మహారాష్ట్రకు చెందిన ఇద్దరు మహిళలు, గత 26 ఏళ్లుగా నిరంతరంగా ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా, వందలాది మంది దాహాన్ని తీర్చుతూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. అందుకే స్థానికులు వారిని అందరూ ప్రేమగా "తాక్వాలీ అమ్మలు" అని పిలుస్తున్నారు.

**వేసవి వేడిలో చల్లని సేవ**

దేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే నగరాల్లో మహారాష్ట్ర నాగ్‌పూర్ ఒకటి. అక్కడి మండుటెండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. దాంతో వర్ధమాన్ నగర్ ప్రాంతంలో సుధా బటావియా, సునందా భోండేకర్ అనే ఇద్దరు మహిళలు స్థానికులకు ఉచితంగా మజ్జిగ ఇస్తూ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం మహావీర్ జయంతి నుంచి తొలి వర్షాలు పడే వరకు ఈ సేవ నిరాటంకంగా సాగుతుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోడ్డుపై ప్రయాణించే వారికి, కూలీలకు, ఆటో–రిక్షా డ్రైవర్లకు, పేదలకు చల్లని మజ్జిగ, నీటిని అందిస్తున్నారు.ఆ మహిళల చేతుల నుంచి అందే ప్రతి మజ్జిగ గ్లాసు కేవలం దాహాన్ని



తీర్చడమే కాకుండా, మనసుకు హాయిని కూడా ఇస్తుందని మజ్జిగ తాగిన స్థానికులు చెబుతున్నారు. మండుటెండలో అలసిపోయిన వారికి ఇది అమృతంతో సమానమని అన్నారు. ఎలాంటి ప్రచారం లేకుండా, ప్రతిఫలం ఆశించకుండా, కేవలం మానవత్వంతో ఈ సేవను కొనసాగించడం విశేషమని చెప్పారు. ప్రస్తుతం ఈ ఇద్దరు మహిళలు రోజూ 120 నుంచి 130 లీటర్ల మజ్జిగను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని వారు తెలిపారు. మజ్జిగతో పాటు జల్‌జీరా, చల్లని నీరు కూడా అందిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా చెప్పులు లేని వారికి చెప్పులు, అవసరమైన వారికి టవల్స్, దుపట్టాలు, అప్పుడప్పుడూ ఐస్‌క్రీములు కూడా అందజేస్తున్నారని చెప్పారు.

**తోడుగా నిలుస్తున్న సమాజం**

ఈ సేవ ఇప్పుడు ఒక వ్యక్తిగత కార్యక్రమంగా కాకుండా, సామూహిక సేవగా రూపాంతరం చెందింది. ఎందుకంటే పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో పలువురు ఈ సేవలో భాగస్వాములవుతున్నారని ఆ మహిళలు చెబుతున్నారు. కొందరు ఆర్థిక సహాయం అందిస్తే, మరికొందరు ఆహార పదార్థాలు అందిస్తున్నారని అన్నారు. ఇటీవల ఓ పుచ్చకాయ వ్యాపారి మూడు రోజుల పాటు ఉచితంగా పుచ్చకాయలు పంపిణీ చేయడం ఈ సేవకు లభిస్తున్న ఆదరణకు నిదర్శనమని తెలిపారు.

**ఇవ్వడంలోనే సంతోషం**

సేవలో భాగస్వామిగా ఉన్న సునందా భోండేకర్, ప్రజల ముఖాల్లో కనిపించే ఆనందమే తమకు అసలైన పారితోషికమని చెబుతున్నారు. "వారి సంతోషం చూసినప్పుడు అలసట అన్నది మాయం అవుతుంది. ఈ సేవ మాకు ఒక పూజతో సమానం" అని ఆమె పేర్కొన్నారు. గత 16 ఏళ్లుగా ఇక్కడ మజ్జిగ తాగుతున్న ప్రయాణికులు కూడా ఈ సేవను ప్రశంసిస్తున్నారని అన్నారు. "ఇది కేవలం మజ్జిగ కాదు. మనసుకు అందే ఆత్మీయత" అని స్థానికులు చెబుతున్నారు. నేటి స్వార్థపూరిత ప్రపంచంలో ఈ మహిళల మానవత్వం ఇంకా సజీవంగా ఉందని నిరూపిస్తున్నారని అన్నారు. అందుకే వారికి "తక్వాలీ అమ్మలు" అని పేరు వచ్చిందని తెలిపారు.

**ఎండల్లో చల్లని నీడలా**

వేసవి తాపానికి ఉపశమనం కలిగించే ఈ సేవ, కేవలం దాహం తీర్చడమే కాదు, మానవత్వంపై నమ్మకాన్ని పెంచుతోందని స్థానికులు భావిస్తున్నారు. "జీవితంలో ఆనందం తీసుకోవడంలో కాదు, ఇవ్వడంలో ఉంది" అనే సందేశాన్ని తమ కార్యాచరణతో ఈ మహిళలు సమాజానికి చాటి చెబుతున్నారని అన్నారు. నిజంగా నాగ్‌పూర్ ఎండల్లో ఈ "తక్వాలీ అమ్మలు" చల్లని నీడలా నిలుస్తున్నారని చెప్పారు.

# అమెరికా దిగ్బంధనం

మిలియన్ బ్యారెల్ల ముడి చమురు నిల్వ సామర్థ్యం కలిగిన 30 ఏళ్ల పాత వీఎల్‌సీసీ 'నాషా' నౌక ఇటీవల మళ్లీ సంకేతాలు పంపడం ప్రారంభించింది. ప్రస్తుతం అది ఖర్గ్ ద్వీపం వైపు ప్రయాణిస్తోంది. ఈ నౌక మూడు సంవత్సరాల క్రితం చివరిసారిగా సరుకు రవాణా చేసింది.

**ఇరాన్‌పై మరింత ఒత్తిడి**

ఇక హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా పూర్తిగా నిలిచిపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ప్రస్తుతం సుమారు 155 మిలియన్ బ్యారెల్ల ఇరాన్ ముడి చమురు సముద్రంలోనే నిల్వగా ఉందని అంచనా. నిల్వ సామర్థ్యం తగ్గిపోతుండటంతో త్వరలోనే టెహ్రాన్ ఉత్పత్తిని తగ్గించే లేదా



నిలిపివేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, చైనాకు చెందిన రిఫైనరీపై ఆంక్షలు విధించడం, హిందూ మహాసముద్రంలో ట్యాంకర్ల తనిఖీలను కఠినతరం చేయడం వంటి చర్యలతో అమెరికా ఇరాన్‌పై ఒత్తిడిని మరింత పెంచుతోంది.

**హర్మూజ్‌ను దాటిన పుతిన్ సన్నిహితుడి నౌక**

మరోవైపు హర్మూజ్?లో కీలక పరిణామం జరిగింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సన్నిహితుడు, బిలియనీర్ అలెక్సీ మోర్దాషావ్?కు చెందినట్లు భావిస్తున్న విలాసవంతమైన యాట్ 'నార్డ్' ఈ జలసంధిని విజయవంతంగా దాటినట్లు సమాచారం. షిప్పింగ్ డేటా ప్రకారం, సుమారు 500 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.4,700 కోట్లు) విలువైన ఈ యాట్ శుక్రవారం మధ్యాహ్నం దుబాయ్ మెరీనా నుంచి బయలుదేరింది. అనంతరం శనివారం ఉదయం హర్మూజ్ జలసంధిని దాటి, ఆదివారం తెల్లవారుజామున మస్కట్ చేరుకుంది. హర్మూజ్‌పై అమెరికా దిగ్బంధనం కొనసాగుతున్న సమయంలో నార్డ్ యాట్‌కు జలసంధి దాటేందుకు అనుమతులు ఎలా లభించాయన్నది చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్పందించేందుకు మోర్దాషావ్ ప్రతినిధులు నిరాకరించారు.వ్లాదిమిర్ పుతిన్ సన్నిహితుడిగా గుర్తింపు పొందిన మోర్దాషావ్ నార్డ్?కు యజమాని అన్నది అధికారికంగా ఎక్కడా నమోదు కాలేదు. అయితే 2025 నాటి షిప్పింగ్ రికార్డుల ప్రకారం, ఈ నౌక ఆయన భార్యకు చెందిన రష్యన్ కంపెనీ పేరుతో రిజిస్టర్ అయి ఉన్నట్లు తెలుస్తోంది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పుతిన్‌కు సన్నిహితులుగా భావించే పలువురు రష్యన్ వ్యాపారవేత్తలపై అమెరికా, యూరోపియన్ దేశాలు ఆంక్షలు విధించాయి. ఆ జాబితాలో మోర్దాషావ్ కూడా ఉన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద యాట్‌లలో ఒకటిగా చెప్పబడుతున్న నార్డ్?లో సుమారు 20 సూట్‌రూమ్‌లు, స్విమ్మింగ్ పూల్, హెలిప్యాడ్, అంతేకాక జలాంతర్గామి (సబ్‌మరైన్) సౌకర్యాలు కూడా ఉన్నాయి.